# పార్వతమ్మ సంసారం

"పార్వతమ్మ మహా పెద్ద మనిషి" అని ఆడి పోసుకుంది లోకమంతా.

"పార్వతమ్మ చేయని సాహసం లేదు — చేయ లేనిది కూడ లేదు—" అంటారు ఎవర్నడిగినా.

అసలేసే పుట్టాలయా ఈ మాటలు?—దేనికి సరైన సమాధానం రావాలంటే, బోలెడంత కథ చెప్పాల్సి వస్తుంది :

అసలు పార్వతికి ముగ్గురు కుమారులు—ఇద్దరు కుమార్తెలు. భర్త పున్నయ్యగారు చాలా మంచి మనిషి. మంచి వ్యవహర్త కూడాను. ఆ గ్రామంలో పున్నయ్యగారు చెయ్యని పరిష్కారం లేదు. ఏదో వున్న కొద్దిపాటి మాగాణి భూమి తోనూ, అడపాదడపా వచ్చేదే కొద్దిపాటి రాబడి తోనూ సుఖంగా గెంటుకుపోతున్నాడు తన సంసారాన్ని. ఏదో ఉపకారం చేసినంతమాత్రాన, ఉప కారం పొందిన వారు కాస్త కూస్త ముట్టచెప్పక పోతారు కనుకనా! అందులోనూ పున్నయ్యగారు— ఎవ్వటివారు ఏమీ అనకపోయినా వూరుకుండే మనిషి కాకపోవడంవల్ల — తను అనుకున్న వాటిలో ఎప్పుడూ పరాజయం ఎరుగడు.

లక్షణంగానే జరిపించాడు కార్యాలన్నీ. "నోరు మంచిదైతే — వూరు మంచి దన్నట్లు"—తను తలపెట్టిన కార్యాలన్నింటికీ వలసినంత సహాయం పొందాడు. ముగ్గురు కుమారులకు లక్షణంగా చదువులు చెప్పించి వివాహాలు పూర్తిచేశాడు. ఎవరికి వారు వారి ఉద్యోగపు టూళ్లకు పోయారు. కుమార్తెలు కూడ వారి వారి అత్తవారిండ్లకు పోయారు. అంతా ఎవరి స్థలాలకు వారు పోయినప్పుడు ఇక ఇంట్లో పనేమున్నది? పున్నయ్యగారు తన వ్యవహారాల్లో మునుగుతూ తేలుతూ వుండేవారు. ఇక పార్వతమ్మకు మాత్రం ఏం తోస్తుంది కనుక. అసలు పార్వతమ్మదంతా వింత స్వభావం.

తను కన్న కుమారులు ముగ్గురూ, కుమార్తెలు ఇద్దరూ ఒక్కొక్కటే నన్న స్వభావమే — ఆమెకు లోపించింది. ఈ వింత స్వభావమే ఆమెకు లెక్క లేనన్ని కష్టాలు తెచ్చిపెట్టింది. అందువల్లనే ఇతర జీవితాలను కూడ మార్చివేసింది.

పార్వతమ్మకు అందరికంటే మూడవ కుమారుడన్నా — పెద్ద కూతురన్నా — బహు ప్రీతి. చిన్నప్పుడు కూడ వారిమీద ఇంత వాలిపోయేది కాదు. ఎన్నోసార్లు ఉదయిస్తున్న భేదాభిప్రాయం వెలిబుచ్చినప్పుడల్లా పున్నయ్యగారు నానా చీవాట్లూ పెడుతూ వుండేవాడు.

తను చాటుమాటుగా దాచిపెట్టినవన్నీ వారిద్దరికే ఇచ్చేది. సంబంధాలు వెతికేటప్పుడు కూడ ఆమె మాట్లకు తను చేయ గలిగిన దంతా చేసింది. పెద్దమ్మాయికి పొరుగూరి దగ్గర సంబంధమే చేయించింది పట్టుపట్టి. పున్నయ్య గారికి ఇష్టంలేని పనులలో ఇదొకటి. కావలసిన సంబంధాలంటే — ఎందుకోగాని పున్నయ్యగారికి సుతా రామూ గిట్టదు. కాని ఇంట్లో పోరు ఎక్కువై పోయేటప్పటికి ఇంక తను చేయగల్గింది లేక ఒప్పుకున్నాడు. దగ్గర సంబంధం చేస్తే అస్తమానా కూతురు ఇంటికొస్తూ పోతూ వుంటుంది కదా అనే ఆలోచన తప్పితే మరొకటి లేదు పార్వతమ్మకు. ఎల్లకాలం తన కూతురు తన దగ్గరనే వుండాలని కోరుకొనే వారిలో పార్వతమ్మ అగ్రశ్రేణికి చెందుతుంది. ఇక రెండో అమ్మాయికి గోదావరికి అవతల సంబంధం చేసింది. అంటే ఇక్కడ తను ఎన్నిసార్లు పెద్దమ్మాయిని ఇంటికి తీసుకొచ్చిందీ తెలియకుండా పోవాలని ఆమె ఉద్దేశ్యం. పెద్దమ్మాయికి వరకట్నం జాస్తిగా ఇచ్చింది. కారణం

**"పారిజాత"**

వారు కొద్దిగా బీదవారవటం వల్ల. రెండో అమ్మాయిని చదువుకున్న అబ్బాయికిచ్చి పెళ్లి చేసింది. కొద్ది మొత్తంతో. చదువుకున్న వారైతే — ఏ దూరానికో ఉద్యోగం కోసం పోతారనీ, దూరాన వుంటే — అమ్మాయిని తీసుకొచ్చే తలంపు వుండదనీన్నీ.

ఇటువంటి ఆలోచనలన్నీ వుండబట్టే పార్వతమ్మ గ్రామమంతా పేరుబడింది.

చిన్ననాటి నుంచీ సొమ్ముతో పెంచింది మూడవ ముద్దుల కుమారుణ్ణి. దాంతో చదువంతా మూలన పడి — అల్లరంటే పేరున బడ్డాడు తన ముద్దుల బిడ్డ. ఏమాత్రం గారాబు చేసినా సొమ్ముతో తీరిపోయే దంతా. చాటుమాటుగా దాచినదంతా కూడ ఈ ముద్దుల బిడ్డకు అయిపోయేది.

రాను రాను ఖర్చులు జాస్తి కావడం మొదలు పెట్టాయ్. తను తెచ్చినవన్నీ ఇటు రాకపోడంతో పున్నయ్య గారికి అనుమానం కూడ కలిగింది. అప్పు డప్పుడు సూచనగా అందించేవాడు. కాని "నేనేం మింగుతున్నానా? లేక అమ్మకం పెట్టానా—" అని ఎదురాడేనేది. నిజం కూడ ఇంతే. అన్ని సరుకులూ కూడ అమ్మకం పెట్టి సొమ్ము కూడ బెట్టేది. చాటుగా అమ్మాయికి కొంతా — అబ్బాయికి కొంతా పంపేది. అమ్మాయి కాపురానికి పోయినా, అబ్బాయి ఉద్యోగం చేస్తున్నా ఆవిడ గారి కిదే పని. నెమ్మదిగా కూడబెట్టిన దంతా ఒక్కసారి అమ్మాయి రాగానే — ఊడిచిపెట్టుకు పోయేది.

ఇట్లాంటి సంసారం ఏం బాగుపడుతుంది?

పున్నయ్యగారికి రానురాను — అర్థం అవడం మొదలుపెట్టింది సంగతంతా. అస్తమానా ఏదో వంక పెట్టుకొని పార్వతమ్మను దెప్పుతూనే వుండే వాడు. "నీ కొడు కొచ్చాడు ఏం తెచ్చి పెట్టాడు?" "మీ అమ్మాయికి ఏం తెమ్మనమన్నావు?"— ఇట్లాంటి దెప్పుడు మాటలు అంటూ వుండే వాడు. పార్వతమ్మ ఏమీ మాట్లాడేది కాదు. పై రిద్దరే తనకు చెందిన వారనీ — మిగతా వారు తనకు కానట్లు అర్థం వచ్చేట్లూ పున్నయ్యగారు దెప్పి పొడిచినా పార్వతమ్మ కిక్కురుమనేది కాదు.

వడ్ల గాదెలో ధాన్యం తరిగిపోతూ వుండేది. పురి కదిలితే పురి పురిలాగే వుండేది. లోపల ధాన్యం తరిగిపోతూ వుండేది. మారు బేరగాడు వెళ్లినప్పుడూ ఆ వీధినే వుండేవాడు. ఎప్పుడు పున్నయ్యగారు బయటకు పోతారా అని ఎదురు చూస్తూనే వుండే వారు కొంతమంది పార్వతమ్మతో మారు బేరానికి. పై రంతా పార్వతమ్మ దగ్గర సరుకులు తీసుకొని మారు బేరానికి అమ్ముకునేవారు.

పాపం! పున్నయ్యగారు అప్పుడప్పు డంటూ వుండేవారు — "నేను బ్రతికున్నంత కాలం నీకేమీ లోటు రానియ్యను. మహారాజులా వెడుతుంది కాలం. కాని నా తరువాతనే వున్నాయి నీ పాట్లన్నీ — " అని. కాని పార్వతమ్మ ఇవేమీ పట్టించుకునేది గాదు. ముసలితనంలో చాదస్తంగా మాట్లాడుతుంటారను కొందరు. అట్లాగే అనుకట్టింది ఈ మాటలు కూడ.

కొంత కాలానికి పెద్దమ్మాయి పెనిమిటి కాస్త గుటుక్కుమన్నాడు. దాంతో ఎక్కడ లేని బాధ వచ్చి పడింది పార్వతమ్మకూ — అందరికంటే ఎక్కువగా పున్నయ్య గారికి. హరే కృష్ణా! హరే రామా అనుకుంటూ హాయిగా కళ్లు మూసే కాలంలో హఠాత్తుగా పిడుగులాంటి వార్త రాగానే — బెంగతో మంచానపడి — ఒకనాడు ఆయన కూడ ప్రశాంతంగా కన్ను మూశాడు.

పాపం! ఆ ముసలాయన అన్నట్లు గానే—ఆయన బ్రతికి వున్నంత కాలం హాయిగానే వెళ్లింది పార్వ



(1) "ఇదిగో ఈ గింజను తీసికెళ్ళి కడుపునిండా తిను."

(2) డాక్టర్ : ఏం తిన్నదో నిజం చెప్పండి. లే కుంటే మందివ్వడం కష్టం.
తండ్రి ఎలుక : ఏమీ తినలేదు డాక్టర్.

(3) తండ్రి ఎలుక : డాక్టర్ గారికి నిజం చెప్పి ఉంటే బాగుండే దేమో.

(4) తండ్రి ఎలుక : ముంత మామిడి పప్పు తిన్నది డాక్టర్.
డాక్టర్ : ఇప్పుడు చెప్పి మాత్రం ఏమి లాభం' గుటుక్కు మన్నాక.

తమ్మకం. కాని తీరా ఆయన కాస్తా గుటుక్కుమనే సరికి ఇంట్లో వున్నవల్లా మార్చుకు తినడం తప్ప మరో పనే లేదు.

సంవత్సరం సమారాధన అవ్వట్నుగా ముసలాయన లేని మగ సంసారాన్ని పోషించేందుకు మూడో కుమారుని తక్షణం రావించింది. దొరికిందిరా సమ యం అనుకొని ఆయనగారు శీఘ్రం తరలి వచ్చారు.

కాని ఈ పని మిగతా ఇరువురి కుమారులకూ ఇష్టం గాలేదు. ఏదో పంట ధాన్యం రైతులు పట్టు కొచ్చి ఇంట్లో పోస్తారు. కొన్ని గింజలు బజారుకు పంపి సొమ్ము మార్చుకొని పై ఖర్చుకు వాడుకో వచ్చు. రైతులు తడవ కొకరు చొప్పున వస్తూ పోతూ వుంటారు. కావలిస్తే ఒక పాలేరును పురమాయించుకోవచ్చు. ఇన్ని హంగు లుండగా— కేవలం తన ముద్దుల కుమారుని, అతి ఖర్చు మనిషిని పనిగట్టుకొని రప్పించడం — ఎవ రికీ ఇష్టం లేదు. కాని వారేం తల్లి మాటకు ఎదురు చెప్పలేదు. పోనీ ఏదేనా పట్టుబడితే — "మాకేం! ముసలాయన వున్నంత కాలం కిక్కురు మనకుండా వుండి, తీరా ఆయన కాస్తా గుటుక్కు మన్నాక తల్లివి కాదని వేరు చేశారు గదా" — అని అనుకుని పోతారేమో నని వోరు మూసుకు ని వెళ్ళిపోయారు.

ఇంట్లో మూడో కుమారుని పెత్తనం. మొదట్లో అంతా బాగానే సాగిపోయింది. రాను రాను ఇంట్లో దుష్కార్యం బయలుదేరింది. పార్వ తమ్మ పని మాత్రం ఇరకాటాన పడింది. అటు చూస్తే పెద్ద — విధవ కూతురు. ఇటు చూస్తే చిన్న ముద్దుల కుమారుడు. ఎవర్ని వెనకేసుకొచ్చినా ప్రమాదమే. అదిగాక ఇష్టం లేని పని కూడా, మొత్తం సంతానంలో పెద్ద కూతుర్ని, చిన్న కుమారుని ఎందిని సమ్మిక చేసుకున్నట్టే — ఇప్పుడు కూడా అటు పెద్ద కూతుర్ని — ఇటు చిన్న కుమారుడినో ఎన్నుకోవాలి. అంతకంటే మార్గం లేదు. ఇరువురికీ రాజీ చేయాలని మాత్రం చాలా ప్రయాసపడింది పార్వతమ్మ. కాని ఫలితం మాత్రం శూన్యం.

ఎంత చెప్పినా వినడు. పౌరుషం ఎక్కువ. అందులోను దుబారా మనిషి. ఎవర్నీ లెక్కచెయ్యని రకం. తను చేసిన ఖర్చు లన్నింటికి అరలు తీయటం మొదలెట్టేసరికి అతనికి మండుకుంది. అదీగాక తనకే తన సంసారం వుంది. భార్య, పిల్లలూ వున్నారు. వారి కేవో కొనుక్కొస్తే, వాటి కేవో వంకలు పెట్టి, ఎత్తి పొడుస్తే పౌరుషం రాదూ? దాంతో అతను రెచ్చిపోయి అక్కగార్ని నానా మాటలూ అనడం మొదలెట్టాడు.


అనంతరం ఆ ఇంట్లో పెనుముఖాలు — సెడ ముఖాలు. పార్వతమ్మకు మాత్రం ఇదేం నచ్చలేదు. "వెనుక నుయ్యి — ముందు గొయ్యి" మాది రిగా తయారైంది. ముందర అమ్మాయిని కొంచెం సమర్థించడం మొదలుపెట్టేసరికి — అబ్బాయి కాస్తా ఇల్లు విడిచి తన సంసారంతో ఎక్కడికో లేచిపోతా నన్నాడు. తరువాత అబ్బాయిని సమర్థించే సరికి అమ్మాయి ఏ నుయ్యో, గొయ్యో చూసు కుంటా నంది.

నిజమే — పార్వతమ్మకే గాదు, ఇటువంటి పరిస్థితి ఎవరికి వచ్చినా అట్లాగే వుంటుంది. అది అసలు రాకుండా వుండాలే గాని — వస్తే మాత్రం కష్టం. పార్వతమ్మ జేతులారా తెచ్చుకొంది కాబట్టి అనుభవించక తప్పలేదు.

ఎవరికి తట్టిందో కాని ఎంది ఆలోచన తట్టింది. తల్లీ కూతుర్లూ కలిసి ఇరువురి కుమారు లనూ రావించారు. అంతా కలిసి నిశ్చయించుకొని — కాలంకష్టంగా వచ్చినారు. ముద్దుల కుమారుడు తన జమా ఖర్చుల వివరాలన్నీ ఏకరువు పెట్టాడు. ఫలితం ఆరు వేల రూపాయలు అప్పు తేలింది. ఇదంతా ఎందుకు, ఎలా జరిగిందంటే — అదంతా ఇంటిలో ఖర్చుల కోసమే జరిగిందనీ — ఇంట్లో అత్త, కుమార్తెల సంసారం అంత సొదువుగా వుండనీ, చిన్న సరుకులు తీసుకొచ్చినా అన్నీ మరుస నాటికే అయిపోవడం దీనికి ముఖ్య కారణమనీ— స్పష్టంగా లేనిది కలిపి చెప్పి — తన జవాబు దారీని నాటితో విరమించుకొంటున్నట్టుగా తెలియజేశాడు.

ఇతర ముఖాలు ఒకరు మొహాలు చూసుకున్నారు. నాకు తెలియదంటే నాకు తెలియదన్నారు అంతా. దీనికి సమాధానం మాత్రం ఎవరికీ కాలేదు. ఖర్చు అంతా మూడవ కుమారుని పేర బదిలాయించా

(మిగతా 63 వ పేజీలో)

ఇండియాలో పెన్ మాన్యుఫ్యాక్చర్లు
PENMEN'S INDUSTRIAL SERVICES
Gandivli (Bombay S.D.)
12, Shaushet Street, Bombay-2.

రాకుమార్తె ఇచ్చిన ఆ ఒక్క బంగారు పెట్టె మాత్రమే! ఏం చేయటానికీ తోచక వెక్కి వెక్కి యేడ్వసాగాడు. చివరి కెటూ మార్గాంతరం లేక ఆ పెట్టె తెరవాలనుకున్నాడు. కాని యెటువంటి సమయంలోనైనా తెరవ రాదని చెప్పిన రాకుమారి మాటలు గుర్తుకొచ్చాయి. కాని అందులో నుండైనా యేదైనా సాయం లభించక పోతుందా? అనే మొండి ధైర్యంతో ఆ పెట్టె తెరిచాడు. పాపం అందులో ఆశించినంతగా యేమీ లేదు. పచ్చని పొగమాత్రం పైకెగసిపోయింది. దానితో యురోషిమాలో యేదో పెద్ద మార్పు వచ్చినట్లయింది. కళ్లు కన్పించకుండా పోయాయి. వెంట్రుకలు తెల్లబడిపోయాయి. నడుము వంగిపోయి.... కాళ్లు చేతులు సన్నగా గోగుపుల్లలా తయారైనాయి. చలితో వణుకుతూ ఒకవిధమైన పెద్ద కేక వేసి పడిపోయాడు యురోషిమా! రాకుమారి మాటల్లోని అంతరార్థం గ్రహించి!

తెల్లవారి ఉదయానే బెస్తవాళ్లంతా సముద్రం ఒడ్డున చచ్చిపడిన శవం చూశారు. ఆయన ప్రక్కనే ఒక బంగారు పెట్టె కూడా పడివుంది.

"ఈయనేనా యేంరా నిన్న నీతో మాట్లాడింది?" అని ఒకాయన అడిగాడు. "ఎవ్వే! ఈయనగాదు. ఆతడు చాలా బలంగా దుక్కలాగ యున్న యువకుడు. పైపెచ్చు తానే యురోషిమా టారో నని ఒప్పించ టానికి ప్రయత్నించాడు" అన్నాడు రెండోవాడు.

కాని ఆతడే యురోషిమా టారో అనీ, దాని కెంతో కథ వుందని వాళ్ళ కేం తెలుసు?

[జపాను కథకు స్వేచ్ఛానువాదం]

## పార్వతమ్మ సంసారం

[29 వ పేజీ తరువాయి]

అంటే తల్లి ఒప్పుకోలేదు. ఆస్తి పంపకాలు అయితే గాని దీని పరిష్కారం కాదని తెలిసిపోయింది.

వెంటనే ఆస్తి పంపకాలు జరిగిపోయినయ్. అప్పుడు ఉమ్మడిలోనే తీర్చి పారేశారు. ఒక్కొక్కరికి తలొక ఎకరం వచ్చింది. ఇంటిలో కూడ వాటాలు వేశారు. ఒక్కొక్కరికి ఒక గది వచ్చింది. ఇరువురు కుమారులూ తమ తమ భాగములు తాలు కిచ్చుకొని, తమ వాటాలు తాళాలు వేసుకొని వెళ్లి పోయారు. మూడవ కుమారుడు ఆ ఇంట్లోనే వున్నాడు తన సంసారంతో.

ఎటొచ్చీ పార్వతమ్మకే కష్టంగా వుంది ఇదంతా. తన ముద్దుల కుమారుడు ఆ ఇంట్లోనే వేరు కాపురం. తన సంసారమేమో చాలీ చాలనిదిగా తయారైంది. వచ్చే గింజలు కాస్త తిండికే సరి పోవు. పై ఖర్చులు మాటేమిటి? తల్లి కూతురూ విషయం బాగా ఆలోచించారు. తమంతట తాము పోయి పరాజయం ఒప్పుకోటం ఇష్టం కాని పని. మరి జరిగే విధం శూన్యం.

ఎట్లాగైతే నేం పార్వతమ్మ పోయి కుమారుని వేడుకొంది — కాస్త తిండి పెట్టమని. అతనేం తక్కువ తిన్నాడు కనుకనా. తన తల్లికి మాత్రం అన్నం పెడతా నన్నాడు. కుక్కిన పేనులా ఇంట్లో పడి వుండా లన్నాడు. పెద్దమ్మ కూతురుని ఆమె అత్తవారింటికి పంపేయ్యమన్నాడు. ఆమెకు వర కట్నంగా ఇచ్చిన దంతా ఆమె తిండికి సరిపోగల దన్నాడు. పార్వతమ్మకు ఇదంతా అయోమయంగా వుంది. కూతురు ముఖ్యమా — కొడుకు ముఖ్యమా అనే సందిగ్ధావస్థలో పడిపోయింది. ఈ మాటలు కాస్తా కూతురుతో చెప్పింది.

మర్నాడు కూతురు తల్లితో చెప్పకుండా తన అత్తవారింటికి వెళ్లిపోయింది. ఇక గత్యంతరం లేక పార్వతమ్మ మూడో కుమారుని దగ్గర చేరింది.

ఇంట్లో చేరడ మంటే చేరింది కాని అక్కడ కోడలితో సరిపడలేదు. రెండు మూడు పర్యాయాలు రాద్ధాంతాలూ, సిద్ధాంతాలూ జరిగినై. దాంతో ఇంట్లోంచి కాస్తా వెళ్లిపొమ్మన్నాడు ముద్దు పుత్రుడు. గత్యంతరం లేక పెద్ద కొడుకు దగ్గరకు పోయింది. అక్కడ కూడా ఇదే పని జరిగింది. తరువాత రెండవ కుమారుని దగ్గరకు పోయింది. అక్కడా సరిపడలేదు. సరిపడకపోవడ మంటే పార్వతమ్మ దంతా వింత చరిత్ర కాబట్టి — ఆమెతో ఎవరికీ సరిపడదు. ఎరుగనివారు సర్దుకుపోయినా పార్వతమ్మ అల్లా ఊరుకోనివ్వదు. దాని కేవో చిలవలూ, పలవలూ కురుస్తుంది. దాంతో వారి ఎత్తిపొడుపు మాటలు మహా దారుణంగా వున్నాయ్. గత్యంతరం లేక తిరిగి ముద్దుల కుమారుని దగ్గరకే చేరింది. కాని పార్వతమ్మ ఆ ఇంట్లో వుందో లేదో మాత్రం తెలుసుకోడం చాలా కష్టం. అంత ఓర్పు, ఓపిక ఎల్లా వచ్చాయో గాని — నిజంగా కుక్కిన పేనులాగానే పడివుంది, అప్పుడుమరి. ★

## సుఖమయ జీవనం

[31 వ పేజీ తరువాయి]

ఉన్న ప్రియురాల్ని పిల్లల్ని ఏంచేస్తావనుకున్నావ్? ఎంత ద్రోహం!....''

ఒకవైపు ముసలాయన, మరోవైపు మహిళ వెడమడ లంకించుకున్నారు. నేను ఉక్కిరి బిక్కిరై పోయాను. విని విని మండిపోయింది. సాహసించి అన్నాను, ''దయచేసి జాగ్రత్తగా మాట్లాడండి. మీరు మీ అమ్మాయికి సభ్యత నేర్పారు. నేనూ ఏదో కొంచెం సభ్యత నేర్చుకున్నాను. నేను మీ అమ్మాయి గుణగణాలను ఇష్టపడినప్పుడు, నా ప్రేమ సంగతి ఆమెతో చెప్తే తప్పేముంది? వెనకటి తండ్రులు ఇలా అన్నారంటే అర్థముంది. సంస్కార్తలమని చెప్పుకుంటూ ఇదేనా అనవలసింది?....''

''చాల్లే అవవోయ్, సంస్కారం అంటే నీ కర్థ మైందిదేనా? రాసిన 'సుఖమయ జీవనం' ఈ....'

''దాని దుంపతెగిన 'సుఖమయ జీవనం'! దాని మూలంగానే ప్రాణంమీది కొచ్చింది. 'సుఖమయం జీవనం' రాసినవాడు జన్మంతా బ్రహ్మచారిగానే వుంటాడని ఒట్టు పెట్టుకున్నాడా! వాడికి హృదయం లేదా? ప్రేమలేదా?....''

''ఏమిటీ! ఏమిటి మీరనేది?''

''అదేనండీ, మీ అమ్మాయితో మనవి చేస్తున్నాను. నేను మిమ్మల్ని ప్రేమించాను, మనిద్దరం సుఖమయ జీవనం చేద్దామని అని. మీరేమో ముందే దూరద్రాసుకొనిపోయారు.''

''అయితే నీకు పెళ్లి కాలేదన్నమాట!...ఎన్నాళ్లో అనుభవం వున్నవాడల్లే రాసేశావే? అయితే ఇంతకూ కవుల తల్లి చెప్పిందే రైటు—'సుఖమయ జీవనం' రచయిత బ్రహ్మచారేనా?... నా మాట అప్పుడే మాటా?....''

ఇన్ని మాటలు జరుగుతున్నా నా ధ్యాసంతా కమలమీదే వుంది. నే నామెవంక చూశాను. ఆమె సిగ్గుతో తల వంచుకుంది. ముసలాయనవంక తిరిగి అన్నాను. ''మన్నించండి! ఆ పత్రికవారిని పుస్తకం వేడెత్తకండి. ఎవరు కోటలు కొట్టుగోరో, ఎవరు నిజం చెప్తున్నారో ఆ వాళ్ళ కనిపెట్టినట్టు వేంగ వాళ్ళ కనిపెట్టలేరు. మీ పత్రికవాడనేది నిజం.... అదంతా పోనీండి. మీ ఆజ్ఞ అయితే కమలా నేనూ! నిజమైన సుఖమయ జీవనం రచన ప్రారంభిస్తాం. రెండేళ్ల క్రిందట నేను పుస్తకంలో వ్రాసినవన్నీ నిజమని ఆచరణలో నిరూపిస్తాం....''

వృద్ధుడు జేబు రుమాలుతో ఒకసారి కళ్లజోడు తుడుచుకున్నాడు. తరువాత కళ్లు తుడుచుకున్నాడు అన్నాడు, ''అయితే మీ అమ్మాయిమాట నిజం కమలా'' పోనీ—అదీ మంచిదే! రండి, ఇంట్లోకి పోదాము.... అంటూ ఇంటి ముఖంపట్టాడు. నేను కమల రెండు చేతులూ పట్టుకున్నాను. ఆమె నా హృదయంమీద వాలిపోయింది. ★